ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# తెలంగాణవాసులకు అలర్ట్.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ హైదరాబాద్, మే 27:** తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. సోమవారం సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది.. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. నేడు.. రేపు రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.






ఫోన్ ట్యాపింగ్ కేసు.. రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు 2లో



వేప చెట్టుకు మామిడికాయలు.. బ్రహ్మగారు చెప్పింది నిజమేనా..? .. 3లో



కుంగిన వేదిక.. రాహుల్ గాంధీకి తప్పిన ముప్పు... 3లో



అవినీతి పరులపై చర్యలు ఆగవు .. వాళ్లకు పాకిస్తాన్ మద్దతుపై విచారణ .. మోదీ కీలక వ్యాఖ్యలు 3లో

# జూన్ 2న ఉమ్మడి బంధానికి కటీఫ్

- ఇంకా తేలని హైదరాబాద్‌లో ఆస్తుల పంచాయితీ
- ఇటు సీఎం రేవంత్ ఆదేశాలు.. అటు ఏపీ నేతల డిమాండ్.. అసలు ఏం జరగనుంది..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో తెలిపినట్లు పదేళ్లకు మించకుండా ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న గడువు జూన్ 2తో ముగియనుంది. 2 జూన్ 2024 నుంచి హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. ఈ మేరకు 2014 జూన్ 2 నుంచి 2024 జూన్ 1 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. జూన్ రెండో తేదీతో ఈ గడువు ముగియనుంది. దాని తరువాత హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. ఈ క్రమంలోనే హైదారాబాద్‌లోని ఏపీ కార్యాలయాలు అన్నీ ఆ రాష్ట్రానికి మార్చుతున్నారు. 2016లోనే 90 శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి మారిపోయాయి. తాజాగా ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి కర్నూలుకు మార్చారు. రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లైనా ఆస్తుల పంపిణీ మాత్రం పూర్తి కాలేదు. విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలు సైతం పూర్తి స్థాయిలో అమలు కాలేదు.

**ఏపీ ప్రభుత్వం పట్టించుకోలేదా?**

విభజన హామీలు, ఆస్తుల పంపిణీపై ఏపీ ప్రభుత్వం పట్టించుకోలేదనే వాదన వినిపిస్తోంది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని అంశం ముగియనుంది. దీనిని కొనసాగించే అవకాశం ఉన్న ఏపీ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు పట్టించుకోలేదన్న వాదన ఉంది. వైసీపీకి కేంద్రంలో పెద్దలతో సత్సంబంధాలు ఉన్నాయి. టీడీపీ సైతం ప్రస్తుతం పొత్తులో ఉండడంతో కేంద్రంతో మాట్లాడి హైదరాబాద్‌ను మరో ఐదేళ్లు ఉమ్మడి రాజధానిగా పొడిగించే ప్రయత్నం చేయాల్సి ఉందని మెజారిటీ నిపుణులు భవించారు. కానీ దీనిపై ఏపీ అధికార, ప్రతి పక్షాలు ఇప్పటి వరకు స్పందించలేదు. ఏపీ ప్రభుత్వం ఉమ్మడి రాజధాని విషయంపై చేతులు ఎత్తేసినట్టుగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**పరిష్కారం కాని సమస్యలు ఎన్నో**

ఇరు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు పూర్తిగా పరిష్కారం అవలేదు. ఆర్టీసీ ఆస్తుల వివరాల లెక్క తేలలేదు. విభజన చట్టంలో ఆర్టీసీ ఆస్తులను 10 ఏళ్లలోగా వ రి ష్క రి ం చ ు కో వా ల ని చెప్పకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం దానికి అనుకూలంగా మార్చుకుంది. అలాగే తెలంగాణ నుంచి ఏపీకి రూ.5 వేల కోట్ల విద్యుత్ బకాయిలు రావాల్సి ఉంది. వీటిని సైతం ఏపీ రాబట్టుకోలేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఉద్యోగుల పంపిణీ కూడా అసంపూర్ణంగానే జరిగింది.

**ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించాలి**

తెలంగాణ, హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఇటీవల కోరారు. హైదరాబాద్‌ను మరో పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని లక్ష్మీనారాయణ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీకి రాజధాని లేదని, ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిగణిస్తూ మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎక్స్ వేదికగా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు

**సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..**

కాగా.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడవు ముగుస్తున్న నేపథ్యంలో తెలంగాణలో ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని భవనాలను స్వాధీనం చేసుకోవాలని, ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న ఆస్తుల పంపకాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ఏపీకి చెందిన పలువురు నేతలనుంచి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను మరింత కాలం పెంచాలన్న డిమాండ్ వినిపిస్తుండటంతో కేంద్రం నిర్ణయం ఎలా ఉండనుంది అనేది ఆసక్తికరంగా మారింది.

# జూన్ 4న దేశవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు... ఢిల్లీ నుంచి సీఈసీ సమీక్ష




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మే 27: దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియనుంది. దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఆరు దశల పోలింగ్ పూర్తయింది. మరొక్క విడత మిగిలుంది. జూన్ 4న దేశ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీ నుంచి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సమీక్ష చేపట్టారు. లోక్ సభ ఎన్నికలు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై చర్చించారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఇక, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరే ఏపీలోనూ కౌంటింగ్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. భద్రత కోసం ఇప్పటికే 25 కంపెనీల కేంద్ర బలగాలు రాష్ట్రానికి చేరుకున్నాయి. 24 జిల్లాలకు 56 మంది ఏఎస్పీలు, డీఎస్పీలను నియమించారు. నాన్ క్యాడర్ ఎస్పీలకు బందోబస్తు బాధ్యతలు అప్పగించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాలను అత్యంత భద్రత ఉండే రెడ్ జోన్లుగా పరిగణిస్తారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 25 వేల మందికి పైగా ఉద్యోగులు పాల్గొననున్నారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు చేపడతారు. సువిధ యాప్ లో నమోదు చేసిన తర్వాతే ఫలితాలను వెల్లడించనున్నారు. కౌంటింగ్ రోజున 200 మంది కేంద్ర పరిశీలకులు, 200 మంది రిటర్నింగ్ అధికారులు విధుల్లో ఉంటారు.

# కవిత బెయిల్ పిటిషన్లు... విచారణ ఇయ్యాల్టికి వాయిదా



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , మే 27: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్ట్ విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణ ఇయ్యాల మధ్యాహ్నం 12 గంటలకు హైకోర్ట్ వాయిదా వేసింది. ఈకేసుపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపారు. కవిత తరపు న్యాయవాది 40 నిమిషాల పాటు వాదనలు వినిపించారు. ఈడి, సీబీఐ వాదనలు వినిపించనున్నారు. న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ రేపు జడ్జిమెంట్ రిజర్వ్ చేస్తానన్నారు. కవిత భర్త అనిల్ విచారణకు హాజరయ్యారు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. మహిళను విచారణ కోసం కార్యాలయానికి పిలవకూడదన్నారు. కేసు నమోదు చేసినప్పుడు కవిత పేరే లేదన్నారు. ఈ విచారణలో సమీర్, బుచ్చిబాబు, మాగుంట నా పేరు చెప్పారన్నారు. అయితే జడ్జి మాట్లాడుతూ.. బెయిల్ కి ఉన్న గ్రౌండ్స్ ఏమిటి అని జడ్జి ప్రశ్నించారు. కేసు గురించి అన్ని విషయాలు తెలుసన్నారు. మరోవైపు కవితని అరెస్టు చేయాల్సిన అవసరం లేదని, దాని వల్ల ఈడి కి వచ్చి లాభం ఏమిటి ? అని కవిత తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. కవిత మాట్లాడుతూ.. నేను గత మార్చిలో వరుసగా మూడు రోజులు విచారణకు వచ్చా అన్నారు. సూర్యాస్తమయం తర్వాత కూడా నన్ను విచారించారన్నారు. నా మొబైల్ ఫోన్ ను కూడా ఇచ్చానని తెలిపారు. మహిళ ఫోన్ లో సర్చ్ చేయడం సరికాదన్నారు. రైట్ టు ప్రైవసికి భంగం కలిగించారన్నారు. కొత్త మోడల్ ఫోన్ లు రావడంతో పాత ఫోన్లు పని మనుషులకు ఇచ్చానన్నారు. ఆ ఫోన్లు పని మనుషులు ఫార్మాట్ చేశారు, నాకేం సంబంధం లేదన్నారు. కస్టడీలో ఉన్న నిందితులతో కలిపి నన్ను ఈడి విచారణ జరపలేదన్నారు. ఎన్నో చార్జిషీట్లు దాఖలు చేసినా నా పేరు ఎక్కడ ప్రస్తావించలేదన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడు రావుల ప్రవీణ్ సడన్ డెత్

## సంతాపం తెలిపి పాడె మోసిన ఎమ్మెల్యే కాలేరు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 27: అంబర్ పేట డివిజన్ నరేంద్ర నగర్కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రాగుల ప్రవీణ్ పటేల్ (42) ఆకస్మిక మృతి చెందాడు. గత ఆదివారం అర్ధరాత్రి ఆయనకు ఒక్క సారిగా గుండె పోటు రాగా వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక దవఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ప్రవీణ్ కు భార్య ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు కాగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు వేలాదిగా తరలి వచ్చి ప్రవీణ్ పార్థీవదేహం వద్ద నివాళులర్పించారు..

**పాడె మోసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

రాగుల ప్రవీణ్ పటేల్ ఆకస్మిక మృతి పట్ల స్థానిక



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవీణ్ పార్టీల దేహం వద్ద నివాళులర్పించిన ఆయన అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. ప్రవీణ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. కాగా.. సోమవారం మధ్యాహ్నం వేలాదిమంది తరలిరాగా నరేంద్ర నగర్ నుంచి అంతిమయాత్ర నిర్వహించి గోల్నాక శ్మశానవాటికలో అశ్రునయనాల మధ్య ప్రవీణ్ అంతక్రియలు నిర్వహించారు

తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నం... దగ్గరుండి ఫైనల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి 2లో

ఢిల్లీకి సీఎం రేవంత్ .. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఢిల్లీ పెద్దలకు ఆహ్వానం 2లో

# ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బై పోలింగ్... జూన్ 5న ఓట్ల కౌంటింగ్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయాల్సి ఉన్నందున బ్యాలెట్ పద్ధతిలో ఓటర్లు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ గడువు ముగియగా, అప్పటి వరకు కేంద్రాలకు చేరుకున్న వారందరికీ అధికారులు ఓటేసే అవకాశం కల్పించారు. చెదురుమదురు ఘటనలు మినహా ఎలాంటి గొడవలకు అవకాశం లేకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్‌రూంలకు తరలించారు.

**వరంగల్-నల్గొండ- ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్**

వరంగల్-నల్గొండ-ఖమ్మం శాసనమండలి నియోజకవర్గ పట్టభద్రుల తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. శాసనసభ ఎన్నికల్లో జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఖాళీ అయిన ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ స్థానానికి ఉపఎన్నిక జరిగింది. కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ నేత ప్రేమేందర్ ఎన్నికల బరిలో నిలవగా, వీరితోపాటు మరో 49 మంది పోటీలో నిలిచారు. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో, 605 పోలింగ్ కేంద్రాల్లో ఉపఎన్నిక జరిగింది. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 118, అతితక్కువగా సిద్దిపేటలో 5 కేంద్రాల్లో పోలింగ్ సాగింది.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు**

ప్రాధాన్యతా ఓటు పద్ధతి అయినందున బ్యాలెట్ విధానంలో ఉపఎన్నిక పోలింగ్ నిర్వహించారు. గతంలో చెల్లని ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, ఓటు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు ముందుగానే వివరించి, అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండలో ఓటేయగా, బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామలో, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, నల్గొండలో కలెక్టర్ చందన, ఇతర అధికారులు ఓటు వేశారు. సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భువనగిరి జిల్లా తుర్కపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, వరంగల్ కాశీబుగ్గలోని వివేకానంద కళాశాలలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్ ఓటేశారు.

**అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు**

మద్యం దుకాణాలు మూసివేసి, కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పార్టీలు ఈ ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో కార్యకర్తల మధ్య గొడవలు చెలరేగకుండా భారీ బందోబస్తు, నిఘానేత్రాల పర్యవేక్షణతో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తిచేశారు. బ్యాలెట్ బాక్స్‌లను భారీభద్రత మధ్య స్ట్రాంగ్‌రూంలకు అధికారులకు తరలించారు. జూన్ 5న ఈ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది.

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. సర్క్యులర్ జారీ 2లో

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధూంధాంగా ... మూడు రోజులపాటు దశాబ్ది ఉత్సవాల 2లో

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## జూన్ 3 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు.. టైమింగ్స్ ఇవే..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:వచ్చే నెల 3 నుంచి 13వ తేదీ వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) ను ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను, పార్ట్ 2 బయోలాజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ పరీక్షలను వేర్వేరు రోజుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 51,237 మంది హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 31,625 మంది అబ్బాయిలు, 19,612 మంది అమ్మాయిలు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 170 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 170 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 1300 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉండనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్‌ను కూడా ఇప్పటికే విడుదల చేశారు.



### తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నం

## దగ్గరుండి ఫైనల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఎంపిక చేసిన దానిలో కొన్ని మార్పులను సూచించారు. గతంలో చిహ్నంలో చార్మినార్, కాకతీయ తోరణం ఉన్నాయి. అయితే రాచరికపు ముద్రకు బదులు ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం ప్రతిబింబించేలా ఉండాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ మేరకు రూపొందే చిహ్నాన్ని... జూన్ 2న ఆవిష్కరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం తుది మెరుగులు దిద్దుకుంటోంది. ప్రముఖ చిత్రకారుడు రుద్ర రాజేశం ఈ చిహ్నాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నేతృత్వంలోని బృందంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దాదాపు 12 నమూనాలు రూపొందించగా... వాటిలోనే ఒక దానిని సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేశారు.

## ఢిల్లీకి సీఎం రేవంత్ .. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఢిల్లీ పెద్దలకు ఆహ్వానం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ హైదరాబాద్, మే 27: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కేరళ వెళ్లారు. అక్కడ కోజీకోడ్ లో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణలో సీఎం పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లారు. జూన్ 2న జరగబోయే తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఈ సారి జరిగే తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సర్కారు ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి, తెలంగాణ ప్రజల హృదయాల్లో సోనియమ్మగా తనదైన ముద్ర వేసుకున్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సోనియాగాంధీ ని ఘనంగా సత్కరించడంతోపాటు రాష్ట్రగీతాన్ని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

## జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. సర్క్యులర్ జారీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ హైదరాబాద్, మే 27: జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సర్క్యులర్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వేడుకలు నిర్వహించాలని సీఎస్ శాంతికుమారి అధికారిక ఆదేశాలు జారీ చేశారు.ఎలక్షన్ కమిషన్ అనుమతితో వేడుకలు నిర్వహిస్తున్నట్లు సర్క్యులర్ లో సీఎస్ తెలిపారు. ఎమ్మెల్యేలు, మేయర్లు, జడ్పీ చైర్ పర్సన్స్, చైర్పర్సన్ డిసిసిబి, మున్సిపల్ చైర్మన్లు, ఆయా కార్యాలయాల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాలతో పాటు జిల్లా స్థాయి కార్యాలయాల్లో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకం ఆవిష్కరణ నిర్వహించాలని చెప్పారు. ఇక, ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ జరగనుంది. అన్ని జిల్లా కార్యాలయాలు, శాఖల కార్యాలయాల్లో అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధూంధాంగా ... మూడు రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ హైదరాబాద్, మే 27: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ నిర్ణయించారు. జూన్1, జూన్2, జూన్3 తేదీల్లో మూడు రోజులపాటు పార్టీ అధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్1వ తేదీన గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ అమర జ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించనున్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ మై దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలోదశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరగనుంది. అదే రోజున హైదరాబాద్ లో పలు దవాఖానాల్లో , అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్లు పంపిణీ చేయనున్నారు. జూన్ 03వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో దశాబ్ధి ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాతో పాటుగా జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానల్లో అనాథాశరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కేసీఆర్ తెలిపారు.

## హైదరాబాద్‌లో గాలివాన బాధితులను పరామర్శించిన కేటీఆర్...మృతుల కుటుంబాలకు సాయం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: హైదరాబాద్?లో నిన్న కురిసిన వర్షానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్‌పేట్?లో చనిపోయిన ఇద్దరు కుటుంబాలను బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల సాయన్ని అందించారు. ఆదివారం విపరీతంగా గాలి దుమారంతో కూడిన వర్షం కురవడంతో కాంపౌండ్ వాల్ కూలి 51 ఏళ్ల అడ్వొకేట్? చనిపోగా రేకులపై ఉన్న రాయి మీద పడి 6 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. ఆదివారం కురిసిన వర్షానికి రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది చనిపోయారని, వర్షాకాలం రాకముందే ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొని ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కేటీఆర్? కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్?రూం ఇళ్లను నిర్వాసితులకు ఇవ్వాలన్నారు. బాధితులను వెంటనే జీహెచ్?ఎంసీ షెల్టర్లకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:టీజీఎస్ ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. హైదరాబాద్, వరంగల్‌లోని ఐటీఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హత కలిగిన విద్యార్థులు జూన్ 10వ తేదీలోపు సంబంధిత ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. మోటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డిజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయి. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి ఐటీఐ కోర్సులు వరం లాంటివి. నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటీఐ కళాశాలలను సంస్థ ఏర్పాటు చేసింది. నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవంగల ఆర్టీసీ అధికారులచే తరగతులను నిర్వహిస్తోంది. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీజీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంటీషిఫ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు సంస్థ తెలిపింది.

## మందుబాబులకు గుడ్ న్యూస్.. రాష్ట్రంలోకి కొత్తరకం బీర్లు వస్తున్నయంట !




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:రాష్ట్రంలో ఎండలు మండి పోతున్నాయి. ఓ చిల్ బీర్ కొడితే ఆ మజానే వేరు. ఇలా అనుకుని వైన్ షాపుకు వెళితే అక్కడ బీర్లు దొరకని పరిస్థితి. దీంతో మందు బాబులు నిరాశగా వెనుదిగాల్సి వస్తోంది. గత కొంత కాలంగా రాష్ట్రంలో బీర్లు దొరకడం లేదన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. చాలా వరకు షాపుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. బీర్ల కొరత ఏర్పడినట్లు గత కొంతకాలంగా తరచూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాగుదామంటే ప్రముఖ బ్రాండ్ల బీర్లు దొరకక మద్యం ప్రియులు అల్లల్లాడిపోతున్నారు. ఇటీవల కాలంలో ఈ సమస్యపై పలువురు మందుబాబులు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. వైన్ షాపుల్లో బ్రాండెడ్ బీర్లు అందుబాటులో ఉండేలా చూడాలంటూ కోరారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కొత్త బీర్లు అందుబాటులోకి రాబోతున్నట్లు తెలుస్తోంది.

**కొత్త బ్రాండ్ బీర్లు ఇవే అంటూ ప్రచారం**

రాష్ట్రంలోకి త్వరలో రాబోతున్న కొత్త బ్రాండ్ బీర్లు ఇవేనంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ గా మారింది. రాష్ట్రంలో తమ బీర్ బ్రాండ్‌లు సరఫరా చేసుకునేందుకు గానూ సోమ్ డిస్టిలరీస్ పర్మీషన్ పొందిందని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ప్రస్తుతం వైన్ షాపుల్లో కింగ్ ఫిషర్, ఆర్సీ, 5000 వంటి బీర్లు అందుబాటులో ఉన్నాయి. పవర్ 1000, హంటర్, బ్లాక్ ఫోర్ట్, వుడ్ పీకర్ వంటి పేర్లతో కొత్త బీర్లు షాపుల్లోకి అందుబాటులోకి రానున్నట్లు ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తాజాగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొత్త బ్రాండ్ బీర్ల పై కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని, వాటిని తాను పరిశీలించలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనేక శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో పెట్టగా.. పెండింగ్ బిల్లులు ఉన్న కంపెనీలు ఎక్కడా బీరు సరఫరా చేయలేక పోవచ్చు కానీ మద్యం కృత్రిమ కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు.. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బీర్ బ్రాండ్లపై అఫీషియల్ అనౌన్స్ మెంట్ రావాల్సి ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్కొక్కటిగా కీలక విషయాలు బయటపడుతున్నాయి. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకొచ్చాయి. బీఆర్ఎస్ కు ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్లను నిఘా పెట్టినట్లు రాధాకిషన్ రావు ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇక మీడియా యజమానులకు కూడా వదల్లేదని.. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసినవారిని కూడా టార్గెట్ చేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. బీఎల్ సంతోష్ ని అరెస్ట్ చేస్తే లిక్కర్ కేసులో కవితను తప్పించవచ్చునని కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో తెలిపారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి వెళు‌తున్నట్లు కేసీఆర్ కు సమాచారం రావడంతో కొందరు వ్యక్తులపై నిఘా పెట్టాలని ఐబీ చీఫ్ కు కేసీఆర్ ఆదేశాలు జారీ చేసినట్లుగా రాధాకిషన్ రావు వాంగ్మూలంలో చెప్పారు. డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ చేసి కొన్ని ఆడియోలు కేసీఆర్ కు ఇచ్చారని.. ట్యాపింగ్ క్లిప్ లు చేతికి అందాక ఫాంహౌస్ ట్రాప్ కోసం ఢిల్లీ నుంచి ఖరీదైన స్పై కెమెరాలు, మెటీరియల్ కొనిపించినట్లుగా తన వాంగ్మూలంలో తెలిపారు రాధాకిషన్ రావు.

## రూ. 38 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ వ్యవసాయాధికారి



ఇయ్యాల్టి న్యూస్, ఆసిఫాబాద్, మే 27:వ్యవసాయానికి సంబంధించిన దుకాణం రెన్యువల్ కోసం వ్యవసాయ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ సోమవారం రూ. 38 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కారు. ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. అయినం గ్రామానికి చెందిన మారుతి ట్రేడర్స్ యజమాని చౌదరి శ్యామ్ రావు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే డబ్బులు ఇవ్వనిదే పని కాదంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా పక్కా వ్యూహాన్ని రూపొందించారు. సోమవారం కార్యాలయంలో బాధితుడు రూ. 38 వేలు ఏవోకు అందజేయగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకోవడం నేరం కావడంతో అతడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన ఐఎండీ.. ఈ సారి సాధారణ కంటే వానలే వానలంట ..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: నైరుతి రుతుపవనాలు చురుగ్గా ముందుకు కదులుతున్నాయని.. కేరళలలో రుతుపవనాల ప్రవేశానికి అనుకూల వాతావరణం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ ఒకటి నాటికి నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని పేర్కొంది. మరో ఐదురోజుల్లో కేరళలో ప్రవేశించి.. పుదుచ్చేరి, తమిళనాడులోని పలు ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయని చెప్పింది. అయితే, గతంలో మే 31నే కేరళను చేరుతాయని అంచనా వేసిన విషయం తెలిసిందే. కేరళలో రుతుపవనాలకు ముందే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు ఉత్తరం వైపు కదులుతూ.. సాధారణంగా వేసవి ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. జూన్‌లో వాయువ్య భారత దేశం, మధ్య ప్రాంతంలోని ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో హీట్‌వేవ్స్ కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక రుతుపవనాల సీజన్‌లో ఈ ఏడాది దేశంలో సాధారణం వర్షాపాతం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర తెలిపారు. వ్యవసాయోత్పత్తుల కోసం వేసవి వర్షాలపై ఎక్కువగా ఆధారపడే దేశానికి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు దోహదపడతాయని చెప్పింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. తెలంగాణ యువతి దుర్మరణం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , మే 27:అమెరికా లో తెలుగు విద్యార్థుల వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. ఏదో ఒక ప్రమాదంలో పలువురు విద్యార్థులు అర్ధంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో యువతి దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన న్యూయార్క్ నగరంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన గుంటిపల్లి సౌమ్య (25) ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. అక్కడ అట్లాంటిక్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతోంది. సౌమ్య చదువుతోపాటు పార్ట్‌టైమ్ జాబ్ కూడా చేస్తోంది. అయితే, ఆదివారం అర్ధరాత్రి (భారత కాలమానం ప్రకారం) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా అతివేగంగా వచ్చిన కారు ఆమెను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సౌమ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో యాదగిరిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## కిన్నెర గ్రాండ్ హొటల్‌లో కుప్పకూలిన లిఫ్ట్.. 8 మందికి గాయాలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: నాగోల్ అల్కాపురి ఎక్స్ రోడ్డులో ఉన్న కిన్నెర గ్రాండ్ హొటల్‌లో ప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తు నుంచి సెల్లార్‌కు రావాల్సిన లిఫ్ట్ ఆకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. కిన్నెర గ్రాండ్ హొటల్‌లోని నాలుగో అంతస్తులో ఆదివారం ఓ ఫంక్షన్ జరిగింది. ఆ వేడుకకు అతిథులు తరలివచ్చారు. అయితే ఓ 8 మంది నాలుగో ఫ్లోర్‌లో లిఫ్ట్ ఎక్కి సెల్లార్‌కు వచ్చేందుకు బటన్ నొక్కారు. క్షణాల్లోనే ఆ లిఫ్ట్ కుప్పకూలిపోయింది. దీంతో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారు గట్టిగా అరవడంతో అప్రమత్తమైన హొటల్ సిబ్బంది సెల్లార్‌కు వచ్చి లిఫ్ట్ డోర్లను బ్రేక్ చేసి, వారిని బయటకు తీశారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌కు 108 అంబులెన్స్‌లో తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కిన్నెర గ్రాండ్ హొటల్‌పై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష వాయిదా వేయాలంటూ విజ్ఞప్తులు.. క్లారిటీ ఇచ్చిన టీఎస్పీఎస్సీ!




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27: టీఎస్పీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించి తీరుతామని, వాయిదా వేసే ప్రసక్తే లేదని టీఎస్పీఎస్సీ తేల్చి చెప్పింది. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు స్పష్టం చేసింది. తొలుత ప్రకటించిన ప్రకారంగా జూన్ 9వ తేదీనే పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. పరీక్షకు వారం రోజుల ముందు అంటే జూన్ 1 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీఎస్పీయస్సీ అధికారులు తెలిపారు. కాగా తెలంగాణలో మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదలైన వెంటనే లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల ప్రక్రియ ముగుస్తున్న క్రమంలో ఖమ్మం-వరంగల్, నల్లగొండ జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎన్నికలు వచ్చాయి. టీఎస్పీయస్సీ గ్రూప్ 1కు దరఖాస్తులు చేసుకొన్న వారిలో నిరుద్యోగులతో పాటు ఇన్ సర్వీసు ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఇన్ సర్వీస్ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారు. మరోవైపు నిరుద్యోగులు కూడా ఓట్ల ప్రచారంలో తలమునకలై ఉన్నందున తాము సరిగ్గా పరీక్షలకు చదవలేక పోయామంటూ, ప్రిలిమినరీ పరీక్షలను కనీసం 2 నెలలు వాయిదా వేయాలని టీఎస్పీఎస్సీకి గ్రూప్-1 అభ్యర్థులు విజ్ఞప్తులు చేశారు. గ్రూప్1 పరీక్ష వాయిదా కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘం అధికారుకు కూడా వినతి పత్రం అందజేశారు. దీంతో గ్రూప్ 1 పరీక్ష జరుగుతుందో.. లేదోనని అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. తాజాగా దీనిపై స్పందించిన టీఎస్పీయస్సీ గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేయబోమని, ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని క్లారిటీ ఇచ్చింది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ మంగళవారం 28, మే 2024



# భారత తొలి ప్రధాని నెహ్రూకు ఖర్గే, సోనియా నివాళులు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ నివాళులు అర్పించారు. సోమవారం ఉదయాన్నే ఢిల్లీలోని నెహ్రూ స్మారకమైన శాంతివన్‌కు వెళ్లి ఆయన సమాధిపై పుష్ప గుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. ఖర్గే, సోనియాగాంధీ ఒకేసారి శాంతివన్‌కు వెళ్లి నివాళులు అర్పించారు. అదేవిధంగా మల్లికార్జున్ ఖర్గే, పార్టీ కీలక నేత రాహుల్‌గాంధీ తమతమ అధికారిక ఎక్స్ ఖాతాల ద్వారా కూడా పండిట్ నెహ్రూకు నివాళులు తెలియజేశారు. నెహ్రూ ప్రస్తావన లేకుండా భారతదేశ చరిత్ర పూర్తికాదని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి నెహ్రూ ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని కొనియాడారు.




# డేటింగ్ యాప్‌లో పరిచయం..

## 3 నెలలకే సివిల్ సర్వెంట్ ఫ్లాట్‌లో యువతి డెడ్‌బాడీ .. అసలేం జరిగిందంటే..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారికి డేటింగ్ యాప్‌లో పరిచయమైన మహిళ.. మూడు నెలలకే అతడి ఫ్లాట్‌లో శవమై కనిపించింది. స్థానికంగా తీవ్రకలకలం రేపిన ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 100లోని లోటస్ బౌలేవార్డ్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఐఆర్ఎస్ అధికారి సౌరభ్ మీనా నివాసం ఉంటున్నారు. ఆయనకు బీహెచ్ఈఎల్‌లో హెచ్ఆర్ శిల్పా గౌతమ్‌తో డేటింగ్ యాప్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఏం జరిగిందో తెలియదు గానీ శనివారం మధ్యాహ్నం శిల్పా గౌతమ్.. ఐఆర్ఎస్ ఆఫీసర్ సౌరభ్ మీనా ఫ్లాట్‌లో ఉరివేసుకుని కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శిల్పా మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శిల్పా, సౌరభ్‌ల మధ్య గత మూడేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోందని గౌతమ్ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.డేటింగ్ యాప్ ద్వారా వీరికి పరిచయం ఏర్పడిందని, త్వరలోనే పెళ్లి చేసుకుంటానని నమ్మించి సౌరభ్ తన కుమార్తెను మోసం చేసినట్లు మృతురాలి తండ్రి గౌతమ్ తెలిపారు. శిల్పా, సౌరభ్‌ల మధ్య గత మూడేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోందని గౌతమ్ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో వీరి మధ్య గతకొంత కాలంగా గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆమెను భౌతికంగా వేధించడంతోపాటు చివరకు హత్య కూడా చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వేప చెట్టుకు మామిడికాయలు..

## బ్రహ్మంగారు చెప్పింది నిజమేనా?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: వేపచెట్టుకు మామిడికాయలు కాశాయి. దీనిని చూసిన జనం ఏంటి ఈ వింత అని చెవులు కొరుక్కుంటున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో ఓ వింత దృశ్యం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. రాష్ట్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ నివాసంలోని వేపచెట్టుకు మామిడి కాయలు కాసిన వీడియో వైరల్?గా మారింది. ఈ వీడియోను ఆయనే స్వయంగా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనిని చూసి ఆశ్చర్యపోయినట్లు ప్రహ్లాద్ పేర్కొన్నారు. కలియుగంలో అనేక వింతలు ఏదో ఒక మూల చోటు చేసుకుంటూనే ఉంటాయి. గతంలో బ్రహ్మం గారు చెప్పినట్లు ఈ వింత జరగడంతో చాలా మంది నిజంగా భగవంతుని మహిమే అనుకుంటున్నారు. కాగా వేప కొమ్మపై మామిడి పూత పడటంతోనే ఇలా జరిగి ఉంటుందని వృక్ష శాస్త్రవేత్తలు తెలిపారు. దీనిని చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

# పోయేకాలం దగ్గరికొచ్చింది...

## బిజీ రోడ్డులో డివైడర్ పై బైక్ డ్రైవింగ్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: చేతిలో బైక్ ఉంటే చాలు.. కొందరు యువకులు రెచ్చిపోయి ప్రవర్తిస్తుంటారు. భయంకర స్టంట్లు చేస్తూ ప్రాణాలు రిస్క్‌లో పెడుతుంటారు. అలాంటిదే ఈ వీడియో కూడా. సాధారణంగా వాహనాలు రోడ్డుపై వెళ్తుంటాయి. కానీ, రోడ్డు డివైడర్‌పై ఎవరైనా డ్రైవింగ్ చేయడం ఎప్పుడైనా,ఎక్కడైనా చూశారా..? కానీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలాంటి స్టంట్ చేస్తున్న వ్యక్తి వీడియో తెగ వైరల్‌గా మారింది. ఇక్కడ ఒక యువకుడు రోడ్డు మధ్యలోని డివైడర్‌పై ప్రమాదకరంగా బైక్ డ్రైవ్ చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. వీడియో చూసిన నెటిజన్లు మండిపడుతున్నారు. తమిళనాడు లోని తిరుచ్చి లో ఈ ఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఈ నెల 23న పెరుంబిడుగు ముత్తురైయార్ జయంతి సందర్భంగా ఆ సంఘానికి చెందిన పలువురు యువకులు తిరుచ్చిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ యువకుడు నిబంధనలకు విరుద్ధంగా బైక్‌పై స్టంట్స్ చేశాడు. కొల్లిడం నది వంతెనపై రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పై తన మోటార్‌బైక్‌ను ప్రమాదకరంగా నడుపుతూ కనిపించాడు. దీంతో పాటు మరికొందరు యువకులు కూడా అతడికి మద్దతుగా కేకలు వేస్తూ ద్విచక్ర వాహనాలను అతివేగంతో నడుపుతున్నారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ ఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. అటుగా వెళ్తున్న స్థానికులు యువకుడి బైక్ స్టంట్‌ను తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు, స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. సదరు యువకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# కుంగిన వేదిక..

## రాహుల్ గాంధీకి తప్పిన ముప్పు

ఇయ్యాల్టి న్యూస్, పాట్నా, మే 27: ఎన్నికల సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక పాక్షికంగా కుంగింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి తృటిలో ముప్పు తప్పింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని పాలిగంజ్‌లో ఈ సంఘటన జరిగింది. సోమవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఇండియా బ్లాక్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నేతలు తేజస్వీ యాదవ్, మిసా భారతితో కలిసి రాహుల్ గాంధీ స్టేజ్ పైకి చేరుకున్నారు. అయితే ఆ వేదికపై అప్పటికే ఎక్కువ మంది నాయకులు ఉన్నారు. ఈ నేపథ్యంలో స్టేజ్ పాక్షికంగా కూలింది. దీంతో మిసా భారతి చేతులు పట్టుకుని నడిచిన రాహుల్ గాంధీ కొంత బ్యాలెన్స్ కోల్పోయారు. అయితే వెంటనే ఆయన తేరుకున్నారు. మరోవైపు రాహుల్ గాంధీ సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించారు. కొద్దిగా కుంగిన వేదిక వద్ద ఉన్న ఆయనకు సహాయం కోసం ముందుకు వచ్చారు. స్టేజ్ నుంచి దిగిపోవాలని రాహుల్‌కు సూచించారు. అయితే తనకు ఏమీ కాలేదని, కంగారు పడవద్దని సెక్యూరిటీ గార్డులకు సూచించారు. అనంతరం అదే వేదికపై రాహుల్ గాంధీ ప్రసంగించారు. ప్రధాని మోదీపై మండిపడ్డారు. అయితే పాక్షికంగా కుంగిన వేదిక వద్ద రాహుల్ గాంధీ అదుపుతప్పిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అనంత్ అంబానీ-రాధిక మర్చంట్ సెకండ్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలు..

## ఎక్కడో తెలిస్తే షాక్ కావాల్సిందే .!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: ముఖేష్ అంబానీ, నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ కూడా తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాడు. అతను ఈ సంవత్సరం జూలైలో తన చిన్ననాటి స్నేహితురాలు రాధిక మర్చంట్‌తో వివాహం చేసుకోబోతున్నాడు. అయితే అంతకు ముందు అంబానీ కుటుంబం వధూవరుల కోసం గ్రాండ్ ప్రీ వెడ్డింగ్ ఫంక్షన్‌ను నిర్వహించింది. అవును, ఈ జంట రెండవ సారి ప్రీ వెడ్డింగ్ నిర్వహించుకుంది. దీని కోసం అంబానీ-మర్చంట్ ఇద్దరూ ఫ్లైట్ ఎక్కారు. ఇంకా చాలా మంది బాలీవుడ్ ప్రముఖులు వెళ్లారు. వీటన్నింటి మధ్య ఇప్పుడు గ్రాండ్ ప్రీ వెడ్డింగ్ ఫంక్షన్‌కి సంబంధించిన ఇన్విటేషన్ కార్డ్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు.ఇటలీలో క్రూయిజ్‌లో గ్రాండ్ ప్రీ వెడ్డింగ్ ఫంక్షన్‌ను ఏర్పాటు చేసి ముఖేష్ అంబానీ తన కొడుకు, కాబోయే కోడలు కోసం అద్భుతమైన సర్ ప్రైజ్ ఇచ్చారు. ఈ క్రూయిజ్ ఇటలీ నుండి ఫ్రాన్స్‌కు ప్రయాణిస్తుంది. ఈ సమయంలో అంబానీ కుటుంబం సముద్రం మధ్యలో ఈ వేడుక జరుపుకుంటారు. అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ రెండవ ప్రీ-వెడ్డింగ్ కార్డ్ ఫోటో వైరల్ అవుతోంది. ఇందులో ఫంక్షన్ మే 29 నుండి ప్రారంభమై జూన్ 1 వరకు కొనసాగుతుందని చెప్పబడింది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ ఈ కార్డును తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు.

# కొండచరియల ప్రమాదంలో

## 2వేల మంది సజీవ సమాధి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: నైరుతి పసిఫిక్‌లోని ద్వీప దేశమైన పాపువా న్యూ గినియా లో తీవ్ర ప్రకృతి విపత్తు కారణంగా ఘోరం విషాదం చోటు చేసుకుంది. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎంగా ప్రావిన్స్‌లోని కవోకలామ్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. తొలుత వందల సంఖ్యలోనే మరణించినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. ఆ సంఖ్య 2 వేలకు పైనే ఉంది. ఈ విషయాన్ని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్.. ఐరాసకు వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఉదయం లేఖ రాసింది. 'కొండచరియలు విరిగిపడిన ఘటనలో 2,000 మందికిపైగా ప్రజలు సజీవ సమాధి అయ్యారు. వేల సంఖ్యలో భవనాలు దెబ్బతిన్నాయి. ఆహార పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటన దేశ ఆర్థిక జీవనరేఖపై పెను ప్రభావం చూపింది' అని జాతీయ విపత్తు కేంద్రం ఐక్యరాజ్యసమితికి రాసిన లేఖలో పేర్కొంది.

# మరో వారం రోజులు బెయిల్ పొడిగించండి..

## సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్ విజ్ఞప్తి



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , మే 27: ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాం కేసులో తనకు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ ను పొడిగించాలంటూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మరో వారం రోజుల పాటు బెయిల్ పొడిగించాలని పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో కొన్ని కీలక వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. జైలులో ఉన్న కాలంలో ఏడు కిలోల బరువు తగ్గడం, కీటోన్స్ పెరగడం వంటి అనారోగ్య సమస్యలకు సరైన చికిత్స తీసుకోవాల్సి ఉందని, ఇందుకోసం పెట్ స్కాన్ వంటి కీలక టెస్టులు చేయించుకోవాలని వైద్యులు సూచించారని చెప్పారు. ఈ క్రమంలోనే తన బెయిల్ గడువును 7 రోజులు పొడిగించాలని కేజ్రీవాల్ కోర్టును అభ్యర్థించారు.లిక్కర్ పాలసీలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓ పార్టీ అధ్యక్షుడిగా ప్రచారం నిర్వహించుకోవడానికి సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు బెయిల్ మంజూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం.. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. అయితే, బెయిల్ మంజూరు విషయంలో కేజ్రీవాల్ ను స్పెషల్ గా ట్రీట్ చేసిందంటూ బీజేపీ వర్గాలు సుప్రీంకోర్టు తీర్పును ఆక్షేపించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ విషయంపై స్పందిస్తూ.. కేజ్రీవాల్ విషయంలో కొన్ని మినహాయింపులు ఇచ్చినట్లుందని పరోక్షంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాజాగా బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఎలా స్పందించనుందనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అవినీతి పరులపై చర్యలు ఆగవు ..

## వాళ్లకు పాకిస్తాన్ మద్దతుపై విచారణ .. మోదీ కీలక వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, మే 27: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ నేత కేజ్రీవాల్‌లకు పాకిస్తాన్ నుంచి మద్దతు లభిస్తోందని ప్రధాని మోదీ కొద్ది రోజులుగా ఎన్నికల ప్రచారసభల్లోచెబుతున్నారు. వారు గెలవాలని పాకిస్థాన్ కోరుకుంటోందన్నారు. ఇదే విషయాన్ని ఓ మీడియాకు ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ కూడా ధృవీకరించారు. భారత్ లోని వ్యక్తులకు పాకిస్థాన్ నుంచి మద్దతు ఎందుకు వస్తుందో తెలియాల్సి ఉందన్నారు. ఇది విచారణ ద్వారా తేలుతుందని వ్యాఖ్యానించారు. బీజేపీ పాలనలో అవినీతి అనేదే లేదని ప్రధాని మోదీ అన్నారు. దానికి గతంలో రాజీవ్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో ముడిపెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రభుత్వం పేదల కోసం రూపాయి ఖర్చు పెడితే పేదలకు పది పైసలు మాత్రమే చేరుతుందని ..అవినీతి ఆ స్థాయిలో ఉందని చెప్పారు. అదే విషయాన్ని పరోక్షంగా గుర్తు చేసిన ప్రధాని మోదీ బీజేపీ ప్రభుత్వం పేదలకు నేరుగా డీబీటీ ద్వారా రూ. 38 లక్షల కోట్లను పంపిణీ చేసిందని .. అదే కాంగ్రెస్ విధానం ఉండి ఉంటే అందులో రూ. 25 నుంచి 30 లక్షల కోట్లు అవినీతి రూపంలో మళ్లిపోయేవన్నారు. రాజకీయ అవినీతి విషయంలో తాము ఉక్కుపాదం మోపుతున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పెద్ద పెద్ద చేపల్ని ఇప్పుడే పట్టుకుంటున్నామని తెలిపారు. అయితే వాళ్లను ఎందుకు పట్టుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. ఖాన్ మార్కెట్ గ్యాంగ్ ఇలానే వ్యవహరిస్తోందని.. ఇందులో రాజకీయ కుట్ర ఉందన్న ఓ నేరేటివ్ ను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో సోనియాగాంధీని జైలుకు పంపాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనే అరెస్ట్ అక్రమం అని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. అవినీతి వ్యవస్థల్ని నాశనం చేస్తుందని స్వతంత్ర దర్యాప్తు సంస్థల మీద కూడా ఖాన్ మార్కెట్ గ్యాంగ్ నిందలు వేస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్నాయి.. న్యాయవ్యవస్థ శిక్షలు విధిస్తుందని అందులో రాజకీయ ప్రమేయమే ఉండదని మోదీ స్పష్టం చేశారు.

# విచారణకు వస్తున్నా...

## వీడియో విడుదల చేసిన ప్రజ్వల్ రేవణ్ణ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27: మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తీవ్రస్థాయిలో లైంగిక అఘాయిత్యాల ఆరోపణలు రావడంతో విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రి హెచ్ డీ రేవణ్ణ లైంగిక దాడుల గురించి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో, ఈ కేసులను సిట్ విచారిస్తోంది. తాజాగా, ప్రజ్వల్ రేవణ్ణ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. మే 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతానని వెల్లడించారు. సిట్ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ప్రజ్వల్ రేవణ్ణ తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని అన్నారు. ముందుగా అనుకున్న ప్రకారమే తాను విదేశీ పర్యటనకు వెళ్లానని, పారిపోలేదని వివరణ ఇచ్చారు. ఏప్రిల్ 26న ఎన్నికల ముందు వరకు తనపై ఎలాంటి కేసు లేదని, విదేశీ పర్యటనకు వెళ్లగానే ఆరోపణలు మొదలయ్యాయని ప్రజ్వల్ రేవణ్ణ వ్యాఖ్యానించారు. తనపై రాజకీయ కుట్ర జరుగుతోందని... రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మే 31న సిట్ విచారణకు హాజరై వివరాలు అందిస్తానని వెల్లడించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
మంగళవారం 28, మే 2024



## రేవ్ పార్టీ కేసులో విచారణకు హేమ డుమ్మా.. వైరల్ ఫీవర్ అంటూ లేఖ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27: బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమకు పోలీసులు నోటీసులు పంపిన విషయం తెలిసిందే. రేవ్ పార్టీ కేసు విచారణలో భాగంగా హేమకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా.. పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో హేమతో పాటు పలువురికి బెంగళూరు పోలీసులు నోటీసులు పంపారు. వీరందరూ ఈ నెల 27న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు. అయితే నేడు బెంగళూరులో విచారణ జరుగుతుండగా.. ఈ విచారణకు హేమ డుమ్మా కొట్టింది. తాను వైరల్ ఫీవర్‌తో భాదపడుతున్నట్లు విచారణకు మరికొంత సమయం ఇవ్వవలసిందిగా సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు లేఖ రాసింది. అయితే ఈ లేఖపై సీసీబీ స్పందిస్తూ.. తాము ఈ లేఖను పరిగణలోకి తీసుకోలేము అని తెలిపింది. హేమకు మరోసారి నోటీసులు పంపనున్నట్లు ప్రకటించింది. ఇక నోటీసులు అందుకున్న వారిలో హేమతో పాటు కాంతి, సుజాత, రాజశేఖర్, చిరంజీవి, ఆషీరాయ్, రిషి చౌదరి, ప్రసన్న, శివాని, జైశ్వాల్, వరుణ్ చౌదరి తదితరులు ఉన్నారు.



**చూసి మురిపాలే**

## ఇండియాను చుట్టిరానున్న ప్రభాస్ ‘బుజ్జి’

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27: సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ‘కల్కి 2898 %ూణ%’ ఒకటి. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. విడుదలకు ఇంకా నెల రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్ పాల్గొంటుంది కల్కి టీమ్. ఇప్పటికే భైరవ (ప్రభాస్) బుజ్జి ఈవెంట్‌ను రామోజీ ఫిలిం సిటీలో నిర్వహించగా ఈ ఈవెంట్ సూపర్ హిట్ అయ్యింది. అయితే ప్రభాస్ బుజ్జి కారు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ కారుని చూడడానికి ఇప్పటికే పలు మీడియా సంస్థలు ఇంట్రెస్ట్ చూపిస్తున్నాయి. అయితే లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా బుజ్జి కారును దేశం మొత్తం తిప్పేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దేశంలో ఉన్న ప్రధాన నగరాల్లో కల్కి యూనిట్?తో పాటు బుజ్జి కారును ప్రమోషన్స్?లో భాగంగా తిప్పుతారంట. ఇక ఈ విషయం తెలిసిన అభిమానులు తమ నగరాలకు వచ్చినప్పుడు బుజ్జితో సెల్ఫీ తీసుకోవచ్చని సంబరపడుతున్నారు.ఈ సినిమాకు మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలుగా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## లుక్ మార్చిన అనుపమ పరమేశ్వరన్.. బ్లాక్ డ్రెస్‌లో కొంటె ఫోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ కొత్త ఫోటోషూట్‌తో అభిమానులను మరోసారి ఆకట్టుకుంది. ఈ ఫోటోల్లో అనుపమ చాలా క్యూట్‌గా కనిపించింది.



## హాట్ రెడ్ శారీలో యాంకర్ మంజూష.. ఏ చీర కట్టుకున్నా ఆ శారీకే అందమొస్తుందట

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:ఎన్టీఆర్ సినిమాలో ఇన్నోసెంట్?గా కనిపించినా యాంకర్ మంజూష.. ఇప్పుడు మాత్రం సూపర్ హాట్?గా తయారైంది. తన లేటెస్ట్ ఫోటోలు చూస్తే ఈ విషయం అర్థమవుతుంది.



## బ్లూ బికినీలో మౌనీ రాయ్ అందాల అరాచకం.. బీచ్ సైడ్ నడుస్తూ బ్యూటీఫుల్ ఫోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:బాలీవుడ్ నాగిని బ్లూ బికినీలో మెరిసింది. తాజాగా వెకేషన్?కి వెళ్లి అక్కడ స్టన్నింగ్ ఫోజులు ఇచ్చింది. వాటిని ఇన్?స్టాలో షేర్ చేసింది.



## అందాల పంజా విసురుతున్న ‘చిరుత’ బ్యూటీ.. నెట్టింట రచ్చ చేస్తున్న నేహా శర్మ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27: గార్జియస్ బ్యా టీ నేహా శర్మ తన లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. రెడ్ కలర్ దుస్తుల్లో క్లీవేజ్ షోతో రెచ్చిపోయింది.



## జబర్దస్త్ వదిలేస్తున్న ఇంద్రజ.. స్టేజిపై ఏడుస్తూ..





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:టీవీ షోలలో అందర్నీ నవ్వించే కామెడీ స్కిట్స్ తో జబర్దస్త్, ఎక్స్‌ట్రా జబర్దస్త్ షోలు ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులని ఎంటర్టైన్ చేస్తున్నాయి. జబర్దస్త్ మొదలైన దగ్గర్నుంచి కమెడియన్స్, జడ్జిలు ఎంతోమంచి వచ్చి వెళ్తూనే ఉన్నారు. కమెడియన్స్ ఎంతమంది వచ్చి వెల్లినా జడ్జిలు మాత్రం తక్కువే. గతంలో రోజా, నాగబాబు ఈ కామెడీ షోలకు జడ్జీలుగా ఏళ్ళ తరబడి ఉన్నారు. కానీ పొలిటికల్ బిజీ వల్ల ఇద్దరూ జబర్దస్త్ ని వదిలేసారు.
ప్రస్తుతం జబర్దస్త్ లో కృష్ణ భగవాన్, ఇంద్రజ జడ్జీలుగా చేస్తున్నారు. ఎక్స్‌ట్రా జబర్దస్త్ లో కృష్ణ భగవాన్ తో పాటు కుష్బూ చేస్తుంది. అయితే ఇంద్రజ జబర్దస్త్ తో పాటు శ్రీదేవి డ్రామా కంపెనీ కూడా చేస్తూ తన సెకండ్ ఇన్నింగ్స్ లో పలు సినిమాలు కూడా చేస్తూ బిజీగానే ఉంది. ఇక జబర్దస్త్ లో ఎవరికైనా కష్టం వస్తే అండగా నిలబడి అందరికి దగ్గరైంది. గత కొన్నాళ్లుగా జబర్దస్త్ చేస్తూ ఇంద్రజ ఇంకా ఇక్కడే ఉంటుంది అనుకునే టైములో జబర్దస్త్ వదిలేసి వెళ్తున్నట్టు తెలిపింది.
తాజాగా రిలీజ్ చేసిన జబర్దస్త్ ప్రోమోలో ఇంద్రజ మాట్లాడుతూ.. జబర్దస్త్ కి కొంచెం గ్యాప్ ఇస్తున్నాను అని వీడ్కోలు చెప్తూ స్టేజిపైనే ఏడ్చేసింది. తనకు బాగా ఇష్టమైన నూకరాజుని హత్తుకొని ఎమోషనల్ అయింది. దీంతో ఈ ప్రోమో వైరల్ గా మారింది. అయితే గ్యాప్ ఇస్తున్నాను అని చెప్పడంతో మళ్ళీ కొన్నాళ్ల తర్వాత వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. మరి ఇంద్రజ మళ్ళీ జబర్దస్త్ కి వస్తుందా రాదా చూడాలి.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838